**DO NOT OPEN THIS TEST BOOKLET UNTIL YOU ARE ASKED TO DO SO**

# TEST BOOKLET

**Sl. No:** 0021

**Subject Code: 23**

**Subject: TELUGU**

## WRITTEN TEST FOR RECRUITMENT OF POST GRADUATE TEACHERS FOR NON-GOVT. AIDED HIGHER SECONDARY SCHOOLS OF ODISHA

*Time Allowed : 2 Hours*

*Maximum Marks: 150*

## : INSTRUCTIONS TO CANDIDATES:

1. **IMMEDIATELY AFTER THE COMMENCEMENT OF THE EXAMINATION, YOU SHOULD CHECK THAT THIS TEST BOOKLET CONTAINS 16 PAGES AND DOES NOT HAVE ANY UNPRINTED OR TORN OR MISSING PAGES OR ITEMS ETC. IF SO, GET IT REPLACED BY A COMPLETE TEST BOOKLET.**
2. You have to enter your **Roll No.** on the Test Booklet in the Box provided alongside. **DO NOT** write anything else on the Test Booklet.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

3. The Test Booklet contains **100** questions. Each question comprises four options. You have to select the correct answer which you want to mark (darken) on the OMR Answer Sheet. In any case, choose ONLY ONE answer for each question. If more than one answer is darkened, it will be considered wrong.
4. You have to mark (darken) all your answers only on the **OMR Answer Sheet using BLACK BALL POINT PEN** provided by the State Selection Board. You have to do rough work only in the space provided at the end of the Test Booklet. See instructions in the OMR Answer Sheet.
5. All questions carry equal marks. While **1.5** marks will be awarded for each correct answer, each wrong answer will result in negative marking of **0.50** mark.
6. Before you proceed to mark (darken) the answers in the OMR Answer Sheet to the questions in the Test Booklet, you have to fill in some particulars in the OMR Answer Sheet as per the instructions in your Admit Card.
7. On completion of the Examination, you should hand over the **original copy of OMR Answer Sheet** issued to you to the Invigilator before leaving the Examination Hall. You are allowed to take with you the candidate's copy (second copy) of the OMR Answer Sheet along with the Test Booklet for your reference.

**Candidate's full signature**

**Invigilator's signature**

P.T.O.

1. భారత దేశములోని అతిపెద్ద భాషా కుటుంబం

(A) ద్రావిడ భాషా కుటుంబం

(B) ఆర్య భాషా కుటుంబం

(C) ఇండో ఆర్యన్ భాషా కుటుంబం

(D) ఇండో యూరోపియన్ భాషా కుటుంబం

2. అధిక సంఖ్యాక శాస్త్రవేత్తల ప్రకారం ద్రావిడ భాషలు ఎన్ని?

(A) 21

(B) 24

(C) 26

(D) 18

3. తెలుగు మధ్యద్రావిడ ఉపకుటుంబానికి చెందినదని నిరూపించినవారు

(A) కాల్డ్‌వెల్

(B) ఎమెనో

(C) బి.హెచ్. కృష్ణమూర్తి

(D) బరో

4. ఆంధ్ర శబ్దం మొట్టమొదటిగా కనిపించెడి గ్రంథం

(A) ఋగ్వేదం

(B) భారతం

(C) గాథాసప్తశతి

(D) ఐతరేయ బ్రాహ్మణం

5. తొలి తెలుగు పదం (నాగబు) కనిపించిన శాసనమేది?

(A) అద్దంకి శాసనం

(B) గూడూరు శాసనం

(C) అమరావతి స్థూపం

(D) నందంపూడి శాసనం

6. ఆంధ్ర శబ్దం భాషావాచిగా కనిపించిన శాసనం

(A) నందంపూడి శాసనం

(B) అద్దంకి శాసనం

(C) కొరవి శాసనం

(D) అమరావతి స్థూపం

7. తెనుగు శబ్దం మొదటిగా కనిపించిన గ్రంథం

(A) నన్నయ భారతం

(B) నందంపూడి శాసనం

(C) రంగనాథ రామాయణం

(D) ఐతరేయ బ్రాహ్మణం

8. తెనుంగు, తెలుంగు అనే శబ్దాలు ఒకదానికొకటి

(A) భిన్నమైనవి

(B) రూపాంతరాలు

(C) సమానార్థకాలు

(D) పరిపూరకాలు

9. తెలుగు త్రిలింగ శబ్దభవము కాదని నిరూపించినవారు

(A) జి.యన్. రెడ్డి

(B) కొమర్రాజు లక్ష్మణరావు

(C) బి.హెచ్. కృష్ణమూర్తి

(D) పి.యన్. సుబ్రహ్మణ్యం

10. మూల ద్రావిడ భాషలోని వర్ణముల సంఖ్య

(A) 10

(B) 16

(C) 26

(D) 56

11. నన్నయ కవితా గుణాలలో మొదటిది ఏది?

(A) ప్రసన్న కథాకలితార్థయుక్తి

(B) శైలీ రమ్యత

(C) ఆలంకారికత

(D) నీతిబోధ

12. నన్నయ ఉభయవాక్ప్రౌఢిని కొనియాడిన కవి ఎవరు?

(A) పోతన

(B) మడికి సింగన

(C) శ్రీనాథుడు

(D) తిక్కన

13. తెలుగు సాహిత్యంలో నన్నయ తిక్కనల మధ్య కాలాన్ని ఏమని పిలుస్తారు?

(A) శివకవి యుగం

(B) ప్రబంధ యుగం

(C) అనువాద యుగం

(D) కావ్య యుగం

14. వీరశైవ మతాన్ని కన్నడ దేశంలో పునరుద్ధరణ చేసినవారు

(A) పాల్కురికి సోమన

(B) శ్రీపతి పండితుడు

(C) బసవేశ్వరుడు

(D) నన్నయ

15. శివకవులలో ప్రథముడెవరు?

(A) సోమన

(B) పండితారాధ్యుడు

(C) నన్నెచోడుడు

(D) యధావాక్కుల అన్నమయ్య

16. రుద్రభాష్యం రచించినదెవరు?

(A) నన్నెచోడుడు

(B) నన్నయ

(C) పాల్కురికి సోమన

(D) భీమకవి

17. భారతాన్ని తిక్కన ఎవరికి అంకితమిచ్చాడు?

(A) మనుమసిద్ధికి

(B) మంత్రి భాస్కరునికి

(C) హరిహరనాథునికి

(D) ఈశ్వరునికి

18. 'నానారసాభ్యుదయోల్లాసి' అని తిక్కన దేనిని చెప్పుకున్నాడు?

(A) ఉద్యోగపర్వము

(B) విరాటపర్వము

(C) ద్రోణపర్వము

(D) స్త్రీపర్వము

19. నృసింహపురాణకర్త ఎవరు?

(A) తిక్కన

(B) బసవేశ్వరుడు

(C) ఎఱ్ఱన

(D) నన్నెచోడుడు

20. వీరభద్రారెడ్డికి శ్రీనాథుడు ఏ కావ్యాన్ని అంకితంగా ఇచ్చాడు?

(A) భీమఖండము

(B) శృంగార నైషధము

(C) కాశీఖండము

(D) హరవిలాసము

21. శృంగారనైషధానికి మూలగ్రంథాన్ని ఎవరు రచించారు?

(A) శ్రీహర్షుడు

(B) బాణుడు

(C) కాళిదాసు

(D) వ్యాసుడు

22. కందుకూరి వీరేశలింగంగారు జన్మించిన సంవత్సరం

(A) 1843

(B) 1844

(C) 1846

(D) 1848

23. హితోపదేశ కర్త ఎవరు?

(A) పూర్ణభద్రుడు

(B) విష్ణుశర్మ

(C) నారాయణుడు

(D) ధవళచంద్రుడు

24. వీరేశలింగంగారి పథిక విలాసం అనే రచన ఏ కవి రచనకు అనువాదం?

(A) ఆలివర్ గోల్డ్‌స్మిత్

(B) గాటే

(C) సర్ వాల్టర్ స్కాట్

(D) మిల్టన్

25. కన్యాశుల్కం తొలికూర్పు ఎప్పుడొచ్చింది?

(A) 1867

(B) 1891

(C) 1892

(D) 1897

26. రాయప్రోలువారు రచించిన విషాదాంత కావ్యమేది?

(A) లలిత

(B) తృణకంకణం

(C) కష్టకమల

(D) మధుకలశం

27. 'చావలేదు ఆంధ్రజన మహోజ్వల చరిత్ర' అని గొంతెత్తి చాటిన కవి

(A) గురజాడ

(B) చిలకమర్తి

(C) విశ్వనాథ

(D) రాయప్రోలు

28. మధ్యాక్కర ఛందంలో శతకం రచించినదెవరు?

(A) మధునాపంతుల సత్యనారాయణ

(B) కొడాలి ఆంజనేయులు

(C) వేదుల సత్యనారాయణ

(D) విశ్వనాథ సత్యనారాయణ

29. తెలుగులో మొదటిగా 'పంచతంత్రం' కావ్యం రాసిన కవి

(A) చిన్నయసూరి

(B) అనంతామాత్యుడు

(C) కేతన

(D) దూబగుంట

30. వివిధ ఉద్యమాల ప్రభావం ఉన్న కృష్ణశాస్త్రి కవితా ఖండిక ఏది?

(A) నిశ్రేణి

(B) ఋగ్వీధి

(C) పల్లకి

(D) ఊర్వశి

31. 'కులవంతాలు గీచుకున్న గీతల జొచ్చి, పంజరాన గట్టుపడను నేను' – ఎవరన్నారు?

(A) జాషువా

(B) తుమ్మల సీతారామమూర్తి చౌదరి

(C) దువ్వూరి రామిరెడ్డి

(D) దాశరథి

32. అధివాస్తవికత గల గేయాలు ఉన్న గ్రంథం ఏది?

(A) మహాప్రస్థానం

(B) ఖడ్గసృష్టి

(C) ప్రభవ

(D) మరోప్రస్థానం

33. 'దేశం పట్టనంత మహాకవి' అని ప్రశంసలు పొందిన కవి ఎవరు?

(A) కృష్ణశాస్త్రి

(B) శ్రీశ్రీ

(C) ఆరుద్ర

(D) విశ్వనాథ

34. కాళిదాసు రచనలకు అద్భుత వ్యాఖ్యానాలు రచించిన పండితులెవరు?

(A) జగన్నాథుడు

(B) విశ్వనాథుడు

(C) మల్లినాథసూరి

(D) విద్యానాథుడు

35. 'కావ్యేషు నాటకం రమ్యం' అన్న నానుడి ఏ నాటకానికి సంబంధించినది?

(A) విక్రమోర్వశీయం

(B) అభిజ్ఞాన శాకుంతల

(C) మాళవికాగ్నిమిత్రం

(D) స్వప్నవాసవదత్త

36. 'రమణీయార్థ ప్రతిపాదిక మైన శబ్దాలే కావ్య'మని తెలిపిన అలంకారికుడు

(A) హేమచంద్రుడు

(B) జగన్నాథ పండితరాయలు

(C) క్షేమేంద్రుడు

(D) దండి

37. దక్షిణాంధ్ర యుగంలో స్వర్ణయుగాన్ని సృష్టించిన రాజెవరు?

(A) విజయరాఘవుడు

(B) రఘునాథనాయకుడు

(C) మన్నారుదేవుడు

(D) అచ్యుతరాయలు

38. ధ్వన్యాలోక వ్యాఖ్య పేరు

(A) లోచనము

(B) శ్రీధరీయ

(C) సహృదయ

(D) ప్రజ్ఞా

39. ధ్వని కావ్య లక్షణం

(A) వ్యంగ్య ప్రధానంగా ఉండటం

(B) వ్యంగ్య అప్రధానంగా ఉండటం

(C) వాచ్యార్థం ప్రధానంగా ఉండటం

(D) లక్షణార్థం గూఢంగా ఉండటం

40. కావ్యంలో ఉపదేశం ఈ విధంగా ఉంటుంది

(A) ప్రభుసమ్మితంగా

(B) కాంతా సమ్మితంగా

(C) మిత్ర సమ్మితంగా

(D) గురు సమ్మితంగా

41. ఉపమేయాన్ని ఉపమానమని చెప్పడం

(A) స్వభావోక్తి

(B) అపహ్నుతి

(C) ఉత్ప్రేక్ష

(D) శ్లేషాలంకారం

42. సామాన్య ధర్మము బింబ ప్రతిబింబ రూపంలో చెప్పే అలంకారం

(A) రూపకం

(B) అర్థాంతరన్యాసం

(C) పర్యాయోక్తి

(D) దృష్టాంతం

43. న, జ, భ, జ, జ, జ, ర గణములు గల పద్యము

(A) ఉత్పలమాల

(B) చంపకమాల

(C) శార్దూలము

(D) తేటగీతి

44. త్రిలింగ దేశ వ్యవహార సిద్ధమగు భాష

(A) ప్రాకృతము

(B) సంస్కృతము

(C) దేశ్యము

(D) గ్రామ్యము

45. 'సంధి లేని చోట స్వరంబుకంటె పరంబయిన స్వరంబునకు'

(A) బహుళమగును

(B) వైకల్పికమగును

(C) యడాగమంబగును

(D) నిత్యమగును

46. పశువులు, పక్షులు మొదలగు వానిని తెలుపు పదముల విశేషమును ఏమందురు?

(A) మహతీవాచకము

(B) అమహద్వాచకము

(C) మహద్వాచకము

(D) స్త్రీసమము

47. శార్దూల పద్యపాదములో యతి స్థాన అక్షరము

(A) 11వ

(B) 12వ

(C) 13వ

(D) 14వ

48. ఐఔ అనే అచ్చులకు ఉన్న సంజ్ఞ ఏమిటి?

(A) వక్రములు

(B) వక్రతమాలు

(C) దీర్ఘాలు

(D) సరళాలు

49. ఇ, ఈ, చ, ఛ, జ, ఝ, ఞ – వీటిని ఏమని పిలుస్తారు?

(A) కంఠ్యాలు

(B) దంత్యాలు

(C) తాలవ్యాలు

(D) అనునాసికాలు

50. చతుర్మాత్రా గణములు కల పద్యము

(A) సీసము

(B) కందము

(C) మధ్యాక్కర

(D) ఆటవెలది

51. ఒక వర్ణం అధికవముగా వచ్చి చేరటాన్ని ఏమంటారు?

(A) ఆదేశం

(B) బహుళం

(C) ఆగమం

(D) ద్రుతం

52. ఇ-టి-తి అనే వర్ణాలను ఏమంటారు?

(A) సర్వనామాలు

(B) ఔపవిభక్తికాలు

(C) స్వరాలు

(D) హల్లులు

53. ద్విరుక్తటకార సంధికి ఉదాహరణ

(A) పేరురం

(B) చిట్టడవి

(C) ముద్దుటుంగరం

(D) సంపుటలుక

54. ఆదిగురువు గల మూడక్షర గణము

(A) భగణము

(B) జగణము

(C) యగణము

(D) తగణము

55. దేవేంద్రుడు – ఏ సంధికి ఉదాహరణ?

(A) సవర్ణదీర్ఘ సంధి

(B) గుణసంధి

(C) యణాదేశసంధి

(D) వృద్ధి సంధి

56. కన్యాశుల్కం నాటకంలో లేని పాత్ర ఏది?

(A) మధురవాణి

(B) గిరీశం

(C) రామప్పంతులు

(D) సుభద్ర

57. 'సాక్షి' సంఘంలో గొప్ప ఉపన్యాసకుడు ఎవరు?

(A) వాణీదాసు

(B) కాలాచార్యుడు

(C) బొర్రయ్యశెట్టి

(D) జంఘాల శాస్త్రి

58. తంజావూరు రాజులలో అపర కృష్ణదేవరాయ-లుగా కీర్తించబడిన రాజెవరు?

(A) విజయరాఘవుడు

(B) రఘునాథ నాయకుడు

(C) అచ్యుతప్ప నాయకుడు

(D) మన్నారు దేవుడు

59. పానుగంటి వారి రచనల్లో ప్రధానంగా ఈ ధోరణి కన్పిస్తుంది

(A) వ్యంగం

(B) శృంగారం

(C) కరుణ

(D) వీరం

60. పానుగంటి ఏ సంవత్సరంలో జన్మించారు?

(A) 1865

(B) 1866

(C) 1867

(D) 1868

61. స్వభాష అనే ప్రసిద్ధ వ్యాసం ఈ సంకలనంలో ఉంది

(A) వదరుబోతు

(B) సాక్షి

(C) కృష్ణారావు సంపాదకీయాలు

(D) మీగడ తరకలు

62. జానపద విజ్ఞానంలో ప్రధాన విభాగం ఏది?

(A) జానపద కళలు

(B) జానపద సంస్కృతి

(C) జానపద సాహిత్యం

(D) జానపద ఉత్సవం

63. స్త్రీ విచారము అధికముగా గల కావ్యము

(A) డిమము

(B) ఏకాంకి

(C) అంకము

(D) ఈహామృగము

64. 'వాగర్థావివ సంపృక్తౌ' అని కాళిదాసు ఏ రచనలో ప్రస్తావించాడు?

(A) మేఘ సందేశం

(B) అభిజ్ఞాన శాకుంతలం

(C) మాళవికాగ్నిమిత్రం

(D) రఘువంశం

65. 'తెలుగు జానపద గేయ సాహిత్యం' పరిశోధనా గ్రంథాన్ని రాసింది ఎవరు?

(A) బి. రామరాజు

(B) నాయని కృష్ణకుమారి

(C) టేకుమళ్ళ కామేశ్వరరావు

(D) కృష్ణశ్రీ

66. 'యక్షగాన వాఙ్మయచరిత్రము' అనే గ్రంథాన్ని రచించినది ఎవరు?

(A) కందుకూరి రుద్రకవి

(B) ఎస్వీ జోగారావు

(C) ఆర్వీయస్ సుందరం

(D) బి. రామరాజు

67. 'ధింసా' నృత్యం ఏ రాష్ట్రానికి సంబంధించినది?

(A) ఒరిస్సా

(B) ఆంధ్రప్రదేశ్

(C) గుజరాత్

(D) కేరళ

68. వ్యభిచారీ భావాలు (సంచారీ భావాలు) అంటే

(A) అస్ఫుటమైన భావాలు

(B) స్థిరమైన భావాలు

(C) రసాభివ్యక్తికి తోడ్పడే భావాలు

(D) పాత్రల ప్రవృత్తిని తెలిపే భావాలు

69. 'ఏకో రసః కరుణ ఏవ' అని చెప్పినవాడు

(A) భోజుడు

(B) భవభూతి

(C) భరతుడు

(D) భామహుడు

70. రస సూత్ర వ్యాఖ్యానంలో అభినవగుప్తుని వాదం పేరు

(A) ఉత్పత్తివాదం

(B) అనుమితివాదం

(C) భుక్తివాదం

(D) అభివ్యక్తివాదం

71. ధ్వని సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు

(A) ఆనందవర్ధనుడు

(B) భరతుడు

(C) ధనంజయుడు

(D) రూపగోస్వామి

72. రసనిష్ఠను గూర్చి శ్రీ శంకుకుడు చేసిన వాదం

(A) ఉత్పత్తి

(B) అనుమితి

(C) భుక్తి

(D) అభివ్యక్తి

73. చంద్రాలోకం రచించినది ఎవరు?

(A) జయవల్లభుడు

(B) జయుడు

(C) రుయ్యకుడు

(D) జయదేవుడు

74. "A Thing of Beauty is Joy Forever" – అన్నదెవరు ?

(A) కూపర్

(B) వర్డ్స్‌వర్త్

(C) కీట్స్

(D) జాన్సన్

75. సద్విమర్శకునకు ప్రధానంగా కావలసిన లక్షణం

(A) నిర్లిప్తత

(B) నిగూఢత

(C) నిష్పాక్షికత

(D) నిబద్ధత

76. 'కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్' అన్న శతకకర్త

(A) ఏనుగు లక్ష్మణ కవి

(B) మారన

(C) కాసుల పురుషోత్తమకవి

(D) ధూర్జటి

77. విశేషం చేత సామాన్యాన్ని, సామాన్యం చేత విశేషాన్ని సమర్థించే అలంకారమేది?

(A) శ్లేష

(B) వ్యాజనింద

(C) అర్థాంతరన్యాసం

(D) దృష్టాంతం

78. అతడు దానంలో కర్ణుడు, పరాక్రమంలో అర్జునుడు – ఇది ఏ అలంకారానికి ఉదాహరణ?

(A) వక్రోక్తి

(B) ఉపమ

(C) ఉత్ప్రేక్ష

(D) ఉల్లేఖం

79. బి. రామరాజుగారి జానపద సాహిత్య విమర్శ గ్రంథమేది?

(A) యక్షగాన వాఙ్మయ చరిత్ర

(B) జానపద గేయ వ్యాసావళి

(C) తెనుగు జానపదగేయ సాహిత్యం

(D) సారస్వత నవనీతం

80. నగ్నముని కావ్యం 'కొయ్యగుఱ్ఱం'నకు పీఠిక రాసినవారు

(A) శ్రీశ్రీ

(B) నిఖిలేశ్వర్

(C) చేకూరి రామారావు

(D) శివారెడ్డి

81. కలవాడు, కలది అను అర్థమొచ్చే సమాసం

(A) ద్వంద్వ సమాసం

(B) ద్విగు సమాసం

(C) బహువ్రీహి సమాసం

(D) తత్పురుష సమాసం

82. మొదట నవరసాలను పేర్కొన్నవాడు

(A) ఉద్భటుడు

(B) భరతుడు

(C) ధనంజయుడు

(D) దండి

83. 'నాయని కృష్ణకుమారి' రచించిన సిద్ధాంత గ్రంథం

(A) జానపదగేయ కథలు

(B) జానపద పాటలు

(C) పొడుపు కథలు

(D) స్త్రీల పాటలు

84. తెలుగులో బాలసాహిత్యంపై పరిశోధన చేసినవారు

(A) వెలగా వెంకటప్పయ్య

(B) రేడియో అన్నయ్య

(C) నార్ల చిరంజీవి

(D) మైత్రేయి

85. 'కథానిక–స్వరూప స్వభావాలు' అనే సిద్ధాంత గ్రంథం రచించినవారు

(A) వల్లంపాటి వెంకటసుబ్బయ్య

(B) మధురాంతకం రాజారాం

(C) పోరంకి దక్షిణామూర్తి

(D) చాసో

86. 'కథాయజ్ఞం' ఎవరి కథలపై వెలువడిన విమర్శ గ్రంథం?

(A) గురజాడ కథలపై

(B) చాసో కథలపై

(C) కాళీపట్నం రామారావు కథలపై

(D) వాకాటి కథలపై

87. 'నీలోత్పలం' – ఏ సమాసమగును?

(A) విశేషణ పూర్వపద కర్మధారయ

(B) విశేషణ ఉత్తరపద కర్మధారయ

(C) విశేషణ ఉభయపద కర్మధారయ

(D) సంభావన పూర్వపద కర్మధారయ

88. స్వభావమును బట్టి కావ్యాలు ఎన్ని రకాలు?

(A) మూడు

(B) నాలుగు

(C) రెండు

(D) ఐదు

89. సంగీత, నృత్య ప్రధానమైన దేశీ రూపకం

(A) కోలాటం

(B) తప్పెట

(C) యక్షగానం

(D) బుర్రకథ

90. ఒడియా సాహిత్యములో జ్ఞానపీఠ్ అవార్డు పొందిన ఏకైక మహిళా రచయిత్రి

(A) మహాశ్వేతా దేవి

(B) డా. ప్రతిభా రాయ్

(C) బీణాపాణీ మహంతి

(D) బసంతకుమారి పట్నాయిక్

91. ఒడియా భాషా ఆదికవి

(A) జగన్నాథ దాసు

(B) సరళా దాసు

(C) రాధానాథ్ రాయ్

(D) గోపబంధు దాస్

92. సరళాదాసు విచిత్ర రామాయణాన్ని తెలుగులో అనువదించిన కవి

(A) నరసింహ దేవర వెంకటశాస్త్రి

(B) వేటూరి వెంకటేశ్వర కవి

(C) డొంకాడ గోపీనాథ కవి

(D) మాచిన సోమయ్య

93. ఒడియా సాహిత్యములో 'చౌతిశా' ప్రక్రియ

(A) దీర్ఘకావ్యం

(B) మహాకావ్యం

(C) ముప్పయినాలుగు వాక్యాల కావ్యం

(D) ఖండ కావ్యం

94. తెనాలి రామలింగనితో పోల్చదగిన ఒడియా సాహిత్యకవి

(A) భక్తచరణదాసు

(B) కహ్నుదాసు

(C) బలదేవరథ

(D) జాదుమణి మహాపాత్రో

95. ఒడియా సాహిత్య నవ్యయుగకర్త

(A) రాధానాథ్ రాయ్

(B) మధుసూదన్ రావు

(C) ఫకీర్ మోహన్ సేనాపతి

(D) గంగాధర్ మెహర్

96. దక్షిణ ఒడిసాకి చెందిన జానపద కళానృత్యం

(A) జాతర

(B) పల్లా

(C) దండొనాచో

(D) దశకఠియా

97. ప్రసిద్ధ అష్టాదశ శక్తిపీఠాలలో ఒడిశాలో ఉన్న దేవి?

(A) మాతంగినీ

(B) విరజా దేవి

(C) మంగళా దేవి

(D) చండీ దేవి

98. సవరభాషకు నిఘంటువును కూర్చిన రచయిత

(A) గిడుగు రామమూర్తి

(B) భద్రిరాజు కృష్ణమూర్తి

(C) పి.యస్. సుబ్రహ్మణ్యం

(D) తంగిరాల

99. ఒడిశా రాష్ట్రగీతం 'వందే ఉత్కళ జననీ' గీత రచయిత

(A) రాధానాథ్ రాయ్

(B) గోపబంధు దాస్

(C) కాంతకవి లక్ష్మీకాంత మహాపాత్రో

(D) నీలకంఠదాస్

100. ఉత్కళ రాష్ట్ర నూతన సంవత్సరాది

(A) పాణా సంక్రాంతి

(B) మకర సంక్రాంతి

(C) రజో సంక్రాంతి

(D) ధనుః సంక్రాంతి

## SPACE FOR ROUGH WORK

**SPACE FOR ROUGH WORK**